# హత్యగావించుటకు సామర్థ్యం గల కోపం

## Anger, the Potential to Murder

లేఖనం : మత్తయి 5:21-26

### ఉపోద్ఘాతం

మొదటిగా కోపం గురించి కొంతమంది మానసిక వైద్య నిపుణులు చెప్పేదేమిటో పరిగణిద్దాం.★ "కోపం గలవాడు ఇబ్బందిలో ఉంటాడు" అనే సామెతతో చాలా మంది ఏకీభవిస్తారు. పిల్లలు చాలా త్వరగా కోపాన్ని చూపిస్తారు. వాస్తవానికి, వారు త్వరగా కోపగించుకోవడాన్ని కొంతమంది స్వాభావిక లక్షణంగా భావిస్తారు. బహుశ కోపం అనేది వారి ఆకలి అనే స్వభావ సిద్ధమైన అక్కర కొరకు సంతృప్తిని పొందు కోవడానికి ఎవరో ఒకరు సహాయం చేసేలా వారు ఉపయోగించే సాధనమై యుండ వచ్చు. ఒక శిశువు యొక్క శరీర భాగాల కదలికలను అడ్డుకోవడమనేది వారి కోపాన్ని మండిస్తుంది -ఒకసారి ప్రయత్నించి చూడండి.

కోపం ఒక ప్రాంతీయ వ్యవస్థ వంటిదని స్పష్టమవుతుంది. ఆహ్వానించబడని యాత్రికులు వేరొక వ్యక్తి యొక్క భౌతిక ప్రాంతంలో అడుగుపెట్టినప్పుడు సాధారణంగా తమ కుక్కతో పాటు వారిని తరుముతారు. అలాగే ప్రజలు కూడా వారి మనస్తత్వ ప్రాంతం తమదని వాదిస్తారు. వ్యక్తిగత విమర్శ అనేది తప్పకుండా కోపం గల ప్రతిస్పందనతో ఇవ్వబడుతుంది. ప్రజల యొక్క ఆలోచనా ప్రాంతంపై గాని వేదాంతపరమైన ప్రాంతంపై గాని ఎవరైనా తాకినప్పుడు వారు కోపోద్రేకులవుతారు. ఉదాహరణకు, ప్రజలు వేరొక వ్యక్తి యొక్క రాజకీయ నమ్మకాలను గాని మతపరమైన నమ్మకాలను గాని విమర్శించినప్పుడు గుణాలు లేదా స్వభావాలు భగ్గుమంటాయి.

కోపాన్ని "ఆర్పే" వివిధ పరిస్థితులను పేర్కొనటానికి ప్రయత్నించినప్పుడు, రెండు వందలకు మించిన సంఖ్యను ఒక అభ్యాస బృందం కనుగొన్నారు. అయిననూ, ప్రజల కోపం మండటానికి కారణమయ్యే ప్రేరేపణలన్నీ మూడు శీర్షికల క్రిందకు వస్తాయి: అడ్డగింపబడిన ప్రవర్తన, గాయపడిన అహంకారం మరియు నిజమైన అన్యాయం లేదా కనిపించే అన్యాయం.

ఆకలితో ఉన్న వ్యక్తిని భోజనం చేయకుండా ఆపినప్పుడు వారి కోపోద్రేకం త్వరగా బయటికి వస్తుందనేది స్పష్టం. ఆహారం లేదని మరియు దానిని పొంద టానికి మార్గం ఏదీ లేదని వారు తెలుసుకుంటే, భయం అనే ఉద్రేకం వృద్ధి అవుతుంది. ఈ రెండు ఉద్రేకాలు ఆరోగ్యకరమైన వ్యక్తిత్వానికి శత్రువులు. కోపం అనేది సోకెడి ఉద్రేకం. ఇది కోపాన్ని ప్రదర్శించే ప్రజలలో దానికదే పుడుతుంది. దీని ఫలితం ఏమిటంటే వ్యక్తిగత ఆకర్షణ లేకపోవటం, పటిష్టత లేని వ్యక్తిత్వము మరియు సామాజిక భయములు.

ప్రజలు కోపంతో ప్రతిస్పందించేలా ఎరిగిన ప్రేరేపణ (Conscious Stimuli) అనేది ఎల్లప్పుడూ నిజమైన కారణం కాదు. కొన్ని పరిస్థితులలో ప్రజలు వారి కోపోద్రేకాన్ని అణుచుకుంటారు, బహుశ వారి బాల్యంలో కూడా ఇలా చేసి ఉండరు. ఇది ప్రస్తుతం కోపంతో ప్రతిస్పందించే కారణాన్ని గూర్చి వాదించటానికి గురి అయ్యేలా చేస్తుంది.

కోపం అనేది మన శరీరానికి విషంగా ఎలా ఉందో మన కోపం "భగ్గుమన్న" తర్వాత మన నాడీమండల వ్యవస్థ యొక్క పరిశీలన చూపెడుతుంది. అపొస్తలుడైన పౌలు ఈ రీతిగా హెచ్చరించడానికి ఇదొక కారణమైయుండవచ్చు:

> *కోపపడుడి గాని పాపము చేయకుడి; సూర్యుడస్తమించువరకు మీ కోపము నిలిచి యుండకూడదు.*
> *అపవాదికి చోటియ్యకుడి.* *ఎఫెసీ. 4:26-28.*

ఈ హెచ్చరికను లక్ష్యముంచని వారు నిలిచియుండే కోపాన్ని ఎదుర్కొన్న తర్వాత రక్త ప్రసరణలో తీపి మిగిలియుండటాన్ని బట్టి మరియు జీర్ణ వ్యవస్థ పని చేయని స్థితిని బట్టి వారు ఖచ్చితంగా సహించలేని వారవుతారు. మన వాక్య భాగంలో, హత్య చేయటానికి కోపం అనేది మొదటి మెట్టుగా ఎలా ఉందో యేసు చూపిస్తాడు.

ఈ అభ్యాసంలో నియమము యొక్క విభాగాలలో ఉన్న వ్యత్యాసాలను మనం ప్రత్యేకంగా గమనిద్దాం. జీవ నియమమైన దేవుని క్రొత్త నిబంధన వంటిది కాక మోషే ధర్మశాస్త్రము ఒక విభిన్న విభాగానికి సంబంధించినదై వుంది. మన వాక్య భాగంలో యేసు బోధ యొక్క ఉద్దేశమిదే. మన హృదయాలపై మరియు మనస్సులపై వ్రాయబడిన క్రొత్త నిబంధన నియమాన్ని కలిగిన క్రైస్తవుల పైన మనం మోషే ధర్మశాస్త్రపు విధులను ఎలా నెరవేరుస్తామో యేసు చూపిస్తాడు.

### పాఠం

కొండ మీద యేసుక్రీస్తు చేసిన ప్రసంగానికి రెండు సందర్భాలున్నాయి. మొదటిగా గలిలయలో నివసిస్తున్న యూదులకు మరియు దూరప్రాంతాల నుండి వచ్చిన వారికి యేసు చేసిన మౌఖిక బోధ. ఈ బోధ అరామిక్ భాషలో చెప్పబడియుండవచ్చు. ఈ పాఠంలో ఉన్న వాక్యభాగానికి ఆనాడు శ్రోతలైన వారి కోసం యేసు ఉద్దేశం ఏమిటంటే "నరహత్య చేయవద్దు" అనే ఆజ్ఞకు సంబంధించి ధర్మశాస్త్రపు విధులను ఎలా నెరవేర్చాలో యూదులకు చూపించడమే. సంవత్సరాల తర్వాత కూడా సంఘాలు మరియు ఇతరులు చదివేలా మత్తయి దీనిని వ్రాసాడు. ప్రపంచ మధ్యధారా ప్రాంతంలో ప్రజలు మాట్లాడే సాధారణ భాష గ్రీకు భాష. మత్తయి ఈ భాషను తెలియనివాడైతే, ఎవరో ఒకరు తన సువార్తను అనువదించి యుంటారు.

యేసు శ్రోతలు మెస్సీయా రాక పట్ల మరియు దావీదుకిచ్చిన ప్రవచనాలను బట్టి ఆయన స్థాపించే రాజ్యం పట్ల చాలా శ్రద్ధ కలిగియున్నారు (2 సమూ. 7:12-17; లూకా 1:30-33)

చాలామంది యూదులు, అలాగే అపొస్తలులు సహితం పరలోక రాజ్యము అని యేసు చెప్పిన దానిని సరిగా గ్రహించలేదు (అపొ. కార్య. 1:6; 2:36). యేసు పరలోకానికి ఆరోహణమైన తర్వాత పరిశుద్ధాత్మ వచ్చినప్పుడు మాత్రమే అపొస్తలులు గ్రహించగలిగారు. పరిశుద్ధాత్మ వారిని నడిపించటానికి వచ్చిన తర్వాత వారు పరలోక రాజ్యము యొక్క నిజమైన దృక్పథాన్ని మరియు దేవుని క్రొత్త నిబంధన నియమాన్ని బోధించటం ప్రారంభించారు (యోహాను 16:12-15; అపొ. కార్య. 2:1-4). పరలోక రాజ్యము మరియు క్రొత్త నిబంధన నియమము అనేవి సువార్తలో భాగం. ప్రజల్ని సాతాను అంధకార సంబంధమైన రాజ్యం నుండి యేసు వెలుగుమయమైన రాజ్యంలోనికి పిలవటానికి అపొస్తలులు బోధించిన సువార్త ఇదే (అపొ. కార్య. 26:18). వాస్తవానికి, ఒక వ్యక్తి దేవుని రాజ్యమందు విశ్వాసముంచి తన పశ్చాత్తాపమందు క్రొత్త నిబంధనను అంగీకరించకుండా మారుమనస్సు పొందలేడు లేదా తిరిగి జన్మించలేడు.

పరిశుద్ధాత్మతో బాప్తిస్మము పొందిన అపొస్తలులలో మత్తయి ఒక వ్యక్తి. కొంత కాలం తర్వాత అతడు కొండ మీద ప్రసంగాన్ని వ్రాసాడు. అతడు నిర్వహించిన యేసు ప్రసంగాన్ని ఈ రోజు క్రైస్తవులు కలిగియున్నారు. ఆనాడు ఉన్న శ్రోతల కోసం ఏ ఉద్దేశంతో ఆ వర్తమానముందో మత్తయి మన కోసం వ్రాసిన దాని యొక్క ఉద్దేశం కూడా అదే విధంగా ఉంది. దేవుని రాజ్యాన్ని గూర్చి మరియు క్రొత్త నిబంధన నియమాన్ని గూర్చి క్రైస్తవులు తప్పక స్పష్టమైన ఆలోచనను కలిగియుండాలి. పాత నిబంధన యొక్క విధులను మనమెలా నెరవేర్చాలో గ్రహించటానికి మనకిది అవసరం.

ఈ రెండు అంశాల మీద లోతైన అభ్యాసం చేయాల్సిన అవసరం నేడు సంఘాలకు ఉందనేది స్పష్టం. "సంఘము" అనే పదం సాతాను రాజ్యానికి మరియు దేవుని రాజ్యానికి సంబంధించినదైయుండగా చాలామంది సంఘ సభ్యులు ఆ పదాన్ని అర్థం చేసుకోరు. క్రొత్త నిబంధన సందర్భంలో సంఘము అనే పదాన్ని వాడటానికి మనస్సులో స్పష్టంగా ఈ రెండు రాజ్యాలను మనం తప్పక కలిగియుండాలి. క్రొత్త నిబంధన గూర్చి మరియు జీవ నియమమును గూర్చి చాలా మంది క్రైస్తవులకు స్పష్టమైన ఆలోచన ఉండదు (హెబ్రీ. 8:10-12).

ఈ వాక్య భాగంలో కోపం అనేది అంశమైనప్పటికిని, మోషే ధర్మశాస్త్రాన్ని కొట్టివేయుటకు యేసు రాలేదని ఏ విధంగా చెప్పబడిందో యూదా శ్రోతలు గ్రహించడమే అసలైన ఉద్దేశమని మనం గుర్తుంచుకోవాలి. బహుశ, వారు ఆయన మాటలను వినగలిగి ఆయన చెప్పిన అధికారంతో కూడిన వర్తమానాన్ని గూర్చి ఆశ్చర్య పడ్డారు. మత్తయి ఎవరి కోసమైతే వ్రాసాడో ఆ గ్రహీతలు దేవుని రాజ్యం యొక్క స్పష్టమైన దృక్పథాన్ని కలిగియుండాలి. సంఘం దేవుని రాజ్యంలోనికి మార్చబడిందని గ్రహించింది. ఇది ఇశ్రాయేలు యొక్క ఆత్మీయ రాజ్యమే కాని యేసు శ్రోతలు మనస్సులో కలిగియుంది కాదు.

మోషే ధర్మశాస్త్రము ప్రవర్తనను ఖండించినట్లుగా అలాంటి వేరే నియమాలను ఇవ్వటానికి యేసు రాలేదు. ఈ విధమైన చట్టము రాజ్య విభాగానికి చెందిన చట్టము. మానవుడు ఆయనకు బిడ్డగా వృద్ధి చెందటానికి దేవుని చేత రూపింపబడ్డాడని వివరించే నియమాలను మనకు చూపించడానికి మరియు ఇవ్వడానికి యేసు వచ్చాడు (యోహాను 1:4; 14:6). ఆయన బోధించిన వైఖరులు గల ప్రజలు సంతృప్తి గల పద్ధతిలో జీవించి సంతోషంగా ఎలా ఉంటారో తెలియ జేయడానికి యేసు వచ్చాడు. భద్రత కొరకు మరియు మహిమ కొరకు అవసరతలున్నటువంటి కొన్ని సందర్భాలలో వారు సంతృప్తి కొరకైన నిరీక్షణను కలిగియుంటారు. ఇది ఎదుగుదల కనిపించే దానిని (Phenomenon of growth) వివరించు ప్రకృతి నియమాల విభాగానికి సంబంధించిన ఒక నియమం.

యేసులో విశ్వాసముంచి ఆయన క్రొత్త నిబంధన నియమాలను సాధకము చేసిన ప్రజలు ఆత్మీయంగా ఎదగటానికి విడుదల కలిగియున్నారు. దీని అర్థ మేమిటంటే దేవుని యొద్ద నుండి వచ్చిన వారి ఆత్మ యేసుక్రీస్తు సారూప్యములోనికి వృద్ధి చెందుతుంది (రోమా 8:29). ఎదుగుదల చెందటం కొనసాగుటకు శక్తి అనేది వారి గుణం యొక్క బలంపై ఆధారపడి ఉంటుంది; కాబట్టి, మన వ్యక్తిత్వం నుండి కోపాన్ని ఎలా తొలగించుకోవాలో మన వాక్య భాగంలో యేసు బోధించాడు. బలమైన గుణం యొక్క సాధకము కొరకు ఉపయోగపడే శక్తిని ఈ అనారోగ్యకరమైన ఉద్రేకము (కోపము) ఉపయోగిస్తుంది; కోపం గుణాన్ని బలహీనపరుస్తుంది.

"నరహత్య చేయవద్దు" అని మోషే ధర్మశాస్త్రంలో చెప్పబడింది. అయిననూ, ఇది చంపటాన్ని ఆపలేదు. ఈ రోజు మన దేశంలో కూడా అదే విధమైన చట్టాలున్నాయి కాని చంపడం అనేది అనుదినం జరుగటం కొనసాగుతుంది. ధర్మశాస్త్రపు విధులను గైకొనుటయే ఆయన గురియై యుండెనని యేసు చెప్పాడు. పరలోక రాజ్యంతో సంబంధం కలిగి భూమి మీద మనం జీవించాలంటే శాస్త్రుల, పరిసయ్యుల నీతిని క్రైస్తవుల నీతి మించేదై వుండాలని యేసు చెప్పాడు.

మన దేశంలో ఉన్న నాయకుడు హత్యను ఆపటానికి తన దగ్గర ఒక కార్యక్రమం ఉందని మనకు చెప్పినట్లయితే, అదేమైయుంటుంది? అది యేసు అనుగ్రహించిన అదే విధమైన కార్యక్రమమై వుండాలి; లేదంటే, అది పని చేయదు. కోపమనే ఉద్రేకాన్ని సరిచేసుకోవడాన్ని యేసు ప్రణాళిక చేరుతుంది. కోపమనేది మన వ్యక్తిత్వంలో ఒక భాగంగా ఉండటం ఆపబడితే హత్య రూపంలో చంపబడటం అనేది ఆపబడుతుందని యేసుకు తెలుసు. హత్యలు జరగకుండా ఆపడానికి ఇది మాత్రమే మార్గమై వుంది.

కోపమనేది నేర్చుకునే ఉద్రేకం మన ప్రవర్తన అడ్డగింపబడిన సమయాలలో ఇది నేర్చుకోబడుతుంది. ప్రజలలో కోపం రేపుటకు అడ్డగింపబడిన ప్రవర్తన ఒక ప్రేరేపణయై వుంది.

ఒకని వ్యక్తిత్వంలో కోపం అనేది పటిష్ఠత లేని ఉద్రేకమై వుంది. అంటే, మనం ఎలా ఉండాలని కోరుతున్నామో అలా ఉండటానికి ఉన్న మన శక్తిని అది నాశనం చేస్తుంది. అది హత్యకు దారి తీస్తుంది మరియు అది ఒక వ్యక్తిని నరకాగ్నిలోనికి కూడా నడిపిస్తుంది.

కోపం మరియు ద్వేషం గల ఉద్రేకాలకు సంబంధించిన ఇతర పాఠాలను మత్తయి 5:38-48లో యేసు బోధించాడు. ఈ పాఠం కొరకైన వాక్య భాగంలో కుటుంబ సహవాసానికి సంబంధించి కోపం మరియు దాని నాశనపరిచే స్వభావాన్ని గూర్చి ఆయన శ్రద్ధ కలిగియున్నాడు. "సహోదరుడు" అని పిలిచే సంబంధమున్న ఏ సహవాసానికైనా ఇది వర్తిస్తుంది. సందేహం లేకుండా, ఆయన కట్టబోవు సంఘాన్ని తన మనస్సులో కలిగియున్నాడు. యేసు కట్టాలని ఉద్దేశించిన సంఘం దేవుని యొద్దకు దేవుని రాజ్యం వలె తీసుకువెళ్లు సంఘమై వుంది. (మత్తయి 16:18; 1 కొరింథీ. 15:24). తీర్పు నొద్ద సంఘ సభ్యులు నమ్మకస్తులని కనుగొనబడిన తర్వాత దేవుని దగ్గరకు రాజ్యాన్ని యేసు తీసుకుని వెళతాడు (మత్తయి 13:40-43). అపొస్తలుడైన పౌలు దేవుని రాజ్యాన్ని మరియు క్రీస్తును ప్రకటించి దేవుని సంఘాన్ని క్రీస్తునందు స్థాపించాడు. (అపొ. కార్య. 20:25; ఎఫెసీ. 5:5; 1 థెస్స. 2:14)

తన తోటి సహోదరునితో కోపం గల వ్యక్తి ఎవరైనా సరే వారు తీర్పుకు తగినవారని యేసు చెప్పాడు. అంటే, అతడు లేక ఆమె వారి హృదయానికి సంబంధించిన శాఖలో ఒక దిద్దుబాటును చేసుకోవాల్సిన అవసరం ఉంది. ఇవ్వబడిన పరిస్థితికి ఒక విభిన్నమైన ఉద్రేకాన్ని వారు గనుక అన్వయించకపోతే, వారికి జరిమానా విధించబడుతుంది. అతని లేదా ఆమె కోపం వలన "అంతరంగపురుషుని"కి ఏం జరుగుతుందో చెప్పటం కోసం యేసు శ్రోతలు తమ సంస్కృతిని గూర్చి తెలుసుకున్న దానిని ఒక రూపకాలంకారంగా యేసు ఉపయోగించాడు. ఆయన యూదా మత న్యాయస్థాన పద్ధతిని వారి ముందర ప్రస్తావించాడు. కోపం దాని స్వభావంలో అభివృద్ధి గలదై వుంది. దానికదే నిర్మితమవుతుంది. కోపం యొక్క చిన్న జ్వాల దానికదే నిర్మితమై క్రియారూపకంగా దాడి చేయటానికి మరియు కోపం రేపిన వ్యక్తిపై భౌతిక దాడి చేయటానికి దారితీస్తుంది. ఒక తేలికైన కోపోద్రేకం హత్యకు మొదటి మెట్టు. హత్య చేయటానికి ఒక వ్యక్తిని నడిపించే స్థానముల ద్వారా పనిచేసే అతని కార్యాన్ని మోషే ధర్మశాస్త్రం ఖండిస్తుంది. యేసు కారణాన్ని చూపించాడు లేదా ఆయన కారణంపై దాడి చేసాడు. ఒక రాజ్యపు చట్టం గాని మోషే ధర్మశాస్త్రం గాని ఒక కార్యం జరగడానికి వేచి వుంటాయి. ఆ తర్వాత తీర్పు తీర్చబడుతుంది. కోపం యొక్క ప్రతీ స్థానం వద్ద యేసు తీర్పును వెల్లడించాడు. పగిలింది ఏదైతే ఉందో అది మరింత తీవ్ర సమస్యగా వృద్ధి చెందక ముందే దానిని అతికించాలనేది ఆయన విన్నపమై ఉంది. ఆరోపించని నియమాన్ని యేసు బోధించాడు (రోమా 5:13, 14). ఆయన జీవ నియమాన్ని బోధించాడు. అది హృదయంపై మరియు మనస్సుపై వ్రాయబడింది. అది "స్వభావం" యొక్క ఎదుగుదలను వివరిస్తుంది మరియు హెచ్చిస్తుంది. ఏ రూపంలో ఉన్న కోపమైనా సరే అది మానవ అభివృద్ధికి హానికరమైనదే (గౌరవాన్ని తగ్గిస్తుంది). ప్రవర్తన అడ్డుకొనబడినప్పటికిని, యౌవనులు మరియు పెద్దవారు కోపోద్రేకాన్ని ప్రేరేపించే దానిలో నుండి బయటకు రావాలి.

కోపం గల వ్యక్తులు వారి కోపాన్ని రేపిన వారిపై తీర్పును వెల్లడిస్తారు. తీర్పును చెప్పడం అనేది ఒకడు తన స్వంత స్వభావంతో ప్రారంభించాలని యేసు చెప్పాడు (మత్తయి 7:1). ఒక క్రైస్తవుడు తీర్పు తీర్చటానికి బాధ్యత కలిగియుండలేదని చెప్పటం కాదు. మనకు బాధ్యత ఉంది, అయితే అది తప్పకుండా నీతి గల తీర్పుగా ఉండాలి (యోహాను 7:24). మన జీవితం యొక్క నాణ్యత అనేది మన తీర్పు యొక్క నాణ్యతను బట్టి నిశ్చయించబడుతుంది. "ఎందుకనగా నరుని కోపము దేవుని నీతిని నెరవేర్చదు." యాకోబు 1:20. ఇతర ప్రజల పాపం పట్ల తీర్పు తీర్చేవారుగా మారటాన్ని గూర్చి పౌలు పాపులను హెచ్చరిస్తున్నాడు (రోమా 2:1). అది తిరిగి మన దగ్గరికే వస్తుందని అతడు చెప్పాడు. క్రైస్తవులు నీతిమంతులుగా తీర్చబడిన పాపులు (రోమా 5:1). యాకోబు ఈ క్రింది సంగతులు చెప్పాడు:

> *"సహోదరులారా, ఒకనికి విరోధముగా ఒకడు మాటలాడకుడి, తన సహోదరునికి విరోధముగా మాటలాడి తన సహోదరునికి తీర్పు తీర్చువాడు ధర్మశాస్త్రమునకు వ్యతిరేకముగా మాటలాడి ధర్మశాస్త్రమునకు తీర్పు తీర్చుచున్నాడు. నీవు ధర్మశాస్త్రమునకు తీర్పు తీర్చిన యెడల ధర్మశాస్త్రమును నెరవేర్చువాడవు కాక న్యాయము విధించువాడవైతివి. ఒక్కడే ధర్మశాస్త్రమును నియమించి న్యాయము విధించువాడు; ఆయనే రక్షించుటకును నశింపచేయుటకును శక్తిమంతుడై యున్నాడు; పరునికి తీర్పు తీర్చుటకు నీవెవడవు?"* *యాకోబు 4:11, 12.*

"స్వాతంత్ర్యము నిచ్చు సంపూర్ణమైన నియమము"ను గూర్చి యాకోబు మాట్లాడాడు (యాకోబు 1:25). ఇది స్వాతంత్ర్యమునిచ్చు మన రాజు యొక్క జీవ నియమము (యాకోబు 2:8-13). అభివృద్ధికి మంచిదేమిటో అది మనకు బోధిస్తుంది. ఒక ఆరోగ్యకరమైన వ్యక్తిత్వాన్ని మరియు బలమైన గుణాన్ని వృద్ధి చేసుకునే నిమిత్తం స్వాతంత్ర్యాన్ని కలిగియుండటానికి దేని నుండి ఒక వ్యక్తి విడిపించబడాలో అది బోధిస్తుంది. ఇది క్రొత్త నిబంధన నియమము. కొండ మీద ప్రసంగంలో యేసు బోధించిన ధర్మశాస్త్ర విభాగం ఇదే. ఇది స్వాతంత్ర్యం నిచ్చు రాజ్యపు (రాజు యొక్క) చట్టము (యాకోబు 2:8,12). జీవ నియమాన్ని పాటించటం చేత మోషే ధర్మశాస్త్రపు విధులను మనమెలా నెరవేరుస్తామో క్రైస్తవులకు యాకోబు తెలియజేసాడని గమనించండి (యాకోబు 2:8-11). మోషే ధర్మశాస్త్రమును పాటించటానికి ప్రయత్నించిన ప్రజలు దాని చేత ఖండించబడ్డారు (రోమా 7:7-9). క్రైస్తవులు జీవ నియమమును పాటించడానికి ఇష్టపడతారు, ఎందుకంటే ప్రకృతి నియమము వలెనె అది ఖండించదు. ఇది జీవమును వివరిస్తుంది. జీవ నియమమును

అన్వయించు కోవటంలో మనం విఫలమై హత్య చేస్తే మోషే ధర్మశాస్త్రము వంటి చట్టం చేత మనం తీర్పు పొందుతాం (రోమా 2:12). ధర్మశాస్త్రం అనీతిమంతుల కోసమే ఉంది -నీతిమంతుల కోసం కాదు (1 తిమోతి 1:9).

పైన చెప్పబడిన లేఖనంలో ఉన్న దూషింపబడుటను గూర్చిన యాకోబు సంభాషణ మన పాఠాన్ని కోపం యొక్క తక్కువ స్థితికి తీసుకువెళుతుంది. మన కోపానికి కారణమైన దానిని మనం దూషించి నవ్వుతాం. మన కోపానికి మన కుటుంబం కారణమైనప్పుడు కారణమైన వారి స్వభావంపై అపనింద వేయటానికి వారికి వ్యతిరేకంగా కోపోద్రికులమవుతాం. ప్రతి వ్యక్తి ఆత్మ, మన వలెనె, దేవుని యొద్దనుండి వచ్చెను; కాబట్టి అది ఆయన స్వరూపంలో రూపొందింపబడింది. ఒకే నోటితో మానవుడ్ని శపించి దేవుడ్ని స్తుతించడం ఒక వ్యక్తి ఎలా చేయగలుగుతున్నాడో యాకోబు ఆశ్చర్యపడుతున్నాడు (యాకోబు 3:9-11). ఈ భావంలో, యేసు చెప్పాడు, "తన సహోదరుని చూచి 'రాకా' (వ్యర్థుడా) అని చెప్పువాడు మహాసభకు లోనగును". 'రాకా' అనేది తృణీకారాన్ని తెలిపే అరామిక్ పదం. ఇది వారిని మహాసభకు తగునట్లు చేస్తుందని తన యూదా శ్రోతలకు యేసు చెప్పటం చేత, కోపాన్ని పరిశీలించకపోతే, కోపం వారి గుణాన్ని మరియు వ్యక్తిత్వాన్ని మరింత హీన స్థితికి ఎలా తీసుకువెళ్ళగలదో ఆయన తెలియజేస్తున్నాడు. ఇది చాలా తీవ్రమైనదైయుండెను, ఇది పెద్ద పాపమని కాదు, పాపం అంటే పాపమే, కాని దాని ప్రభావం చాలా నాశనకరమైనది.

మన జీవితాలలో ధర్మశాస్త్రపు విధులను మనమెలా నెరవేరుస్తామో యేసు తెలియజేస్తున్నాడని దయచేసి గమనించండి. ఆయన బోధ ఒక వ్యక్తి ఆత్మీయ పరిస్థితి నొద్ద నిర్దేశించబడింది. ఉద్రేకాలు దాచుకునే చోటులో కోపాన్ని కలిగియున్న వ్యక్తికి నొక్కి ఒక్కాణించి చెప్పబడింది. ఈ విషయం నొద్ద కోపాన్ని రేపిన వ్యక్తిని ఆయన పట్టించుకోవడం లేదు. కోపమనే సమస్య **బయట** లేదు. కోపమనే సమస్య **లోపల** ఉంది. నాకు సమస్య ఉంది. నా కోపోద్రేకాలు నా గుణాన్ని బలహీనపరచే శత్రువులు. నా స్వాభావిక అవసరతకు సంతృప్తినివ్వడానికి నేనెన్నుకున్న కార్యాలను చేయగల నా శక్తికి మూలం నా గుణమే. నా సంతోషం సంతృప్తికరమైన జీవితంపై ఆధారపడి ఉంటుంది. ఇది ఇక్కడ సంతృప్తికరంగా లేనట్లయితే, ఆ తర్వాత యేసుతో నేనక్కడ ఉండను (లూకా 18:29,30).

కోపం యొక్క వృద్ధియగుచున్న ఈ స్థానం, మన సహోదరుడ్ని నిందిస్తుంది. అలాగే ఇది ఒక వ్యక్తిని "నిందించే ఆట"లోనికి తోస్తుంది. ఈ ఆట ఏదెను తోటలో ఆదాముతో ప్రారంభమయ్యింది (ఆది. 3:8-13). హవ్వ ఆ బండిపెక్కి ఎక్కింది మరియు నిందించే ఆట ఇంకా జరుగుతూనే ఉంది. ఈ ఆట యొక్క లక్ష్యం ఏమిటంటే నిందించే వ్యక్తి కంటే అవతలి వ్యక్తి మరింత అనీతిమంతుడని చూపించటం. ఇది తరచూ "గాయపడిన అహంకారము"నకు స్పందించేదిగా ఉంటుంది. అన్ని సమయాల్లోను మరియు అన్ని సందర్భాల్లోను నిందించే వ్యక్తి యొక్క ఉద్దేశం ఏమిటంటే వారి స్వంత స్వభావాన్ని గూర్చి మంచిగా భావించటమే. ఇది కోపంలో సున్నితత్వం లేని తర్వాత స్థాయికి నడిపిస్తుంది. ఒక ఆటను ఆపటానికి మార్గం"దానిని ఆపడమే." మనకు మనం గనుక "ఆగు" అని చెప్పుకోకపోతే ఒక ఎముకను కుక్క కొంచెం కొంచెంగా కొరుకుతున్నట్లుగా మనం మారతాం. అయితే "నిందించే ఆట"లో మన "స్వభావమే" ఎముక.

"ద్రోహీ అని చెప్పువాడు నరకాగ్నికి లోనగును" (మత్తయి 5:22) అని యేసు చెప్పినప్పుడు తన పాఠాన్ని కోపంలో సున్నితత్వంలేని స్థాయికి ఆయన తీసుకెళ్లాడు. నిజమైన అన్యాయం లేదా కనిపించే అన్యాయం కుటుంబాలు విడిపోయేలా, సంఘం ముక్కలయ్యేలా మరియు దేశాలు యుద్ధానికి కారణమయ్యేలా చేస్తుంది. ఈ స్థాయిలో ఉన్న కోపాన్ని బట్టి మిలియన్ల ప్రజలు చనిపోయారు. జాతీయ నాయకులు లక్షల కొలది శత్రువులు వారికున్నారని నిర్ణయించుకుంటారు. ఇప్పుడు "వారు లోకంలో తగినవారు" కారని అలాంటివారికి పేరు పెట్టటానికి ఇష్టపడతారు. వాస్తవానికి, కోపంలో దిగువ స్థానాల వలె ఇది బహిర్గతమయ్యేది కాదు. కోపం గల ప్రజలు ఈ దశలో దేవుని యొద్ద నుండి వచ్చిన ఆత్మలు గల ఇతర ప్రజలను "మానసికంగా నైతిక విలువలేనివారి" జాబితాలో వారు ఉంచుతారు. వారి స్వంత చేతులతో వారిని చంపకపోవచ్చు, కాని వారికి హాని చేసేవారిని అభినందిస్తారు. వారు ఈ రీతిగా చెప్పటం మనం వింటాం; "వారికి ఇది బాగా జరిగింది." చంపటానికి నడిపించే కోపం యొక్క కఠిన హృదయ పరిస్థితి శత్రువును చంపినా బాగవ్వదు, ఇదే సమస్య. కోపం యొక్క సమస్య బయట లేదు, లోపలే ఉంది.

"వ్యర్థుడా" అనే మాటకు అనువదింపబడిన గ్రీకు పదం ఏమిటంటే "మొరొస్" (moros). ఇది మొరొన్ నుండి అనువదింపబడియుండవచ్చు ఎందుకంటే బాగా కోపం కలిగిన వ్యక్తి చివరిగా శత్రువులను ఉంచే విభాగంలో అది ఒక వివరణ. నిజానికి వారిని చంపుతున్నారా లేదా అనేది అప్రస్తుతం, వారికేమి జరుగుతుందో అని వారు ఎదురుచూస్తారు. యుద్ధంలో తప్ప చాలా సందర్భాలలో ఎవరూ చంపబడరు, కాని ఆశ్రయమిచ్చిన వ్యక్తికి నాశనం జరిగినా ఆశ్రయం పొందుతున్న శత్రువుకు నాశనం జరిగినట్లుగా వారి కోపం అదే విధంగా ఉంటుంది. "నరహత్య చేయవద్దు" అని ధర్మశాస్త్రము అడుగుచున్న దానిని ఎలా నెరవేర్చాలో యేసు మనకు బోధించాడు; జీవితంలో మనం సవాళ్ళను ఎదుర్కొనుచుండగా రేగుతున్న కోపం అనే ఉద్రేకాన్ని తొలగించుకోవడాన్ని బట్టి క్రైస్తవులు దీనిని పాటిస్తారు. కోపోద్రేకాలను తొలగించే ప్రక్రియలు కష్టమైనవి; అయిననూ, కోపోద్రేకాలు మన హృదయాలలో పాదిగేవిగా ఉండకూడదు (ఎఫెసీ.

4:31; కొలొస్స. 3:8). కోపోద్రేకాలు మరియు ద్వేషానికి సంబంధించిన విషయాలను మరొక పాఠంలో మరింతగా నేర్చుకుందాం (మత్తయి 5:38-48).

"వ్యర్థుడు" లేదా "నైతిక విలువ లేనివారు" అనే విభాగం -ప్రభుత్వాలు మరొక దేశ ప్రజలను యుద్ధంలో చంపడానికి ముందు ఉపయోగించే విభాగమైవుంది. అడాల్ఫ్ హిట్లర్ యూదా ప్రజలను "నైతిక విలువలేనివారు" గా ప్రకటించి అరవై లక్షల మంది ప్రజల్ని చంపాడు. సాధారణ సమయాల్లో, నైతిక విలువలేని ప్రజలుగా గుర్తించబడిన వారిని మరణం నుండి సంరక్షించేది ఒక్కటే అది ప్రభుత్వ చట్టము. ఈ భద్రత కనుక ఎత్తివేయబడితే, యుద్ధం ప్రకటించకుండానే ఒక్క రాత్రిలో లక్షల కొద్దీ ప్రజలు చంపబడగలరు. కోపం గల ప్రజలు చేసేది ఇదే.

"ప్రియులారా! మీకు మీరే పగ తీర్చుకొనక, దేవుని ఉగ్రతకు చోటియ్యుడి - పగ తీర్చుట నా పని, నేను ప్రతి ఫలమునిత్తును అని ప్రభువు చెప్పుచున్నాడని వ్రాయబడియున్నది." రోమా 12:19. క్రైస్తవుల కోసం దేవుడు కోపం చూపిస్తాడు (2 థెస్స. 1:6,7). ఈ పాఠం "సహోదరులు" అనే సందర్భంలో కోపోద్రేకానికి సంబంధించి చెప్పబడింది. ప్రతిఫలంగా, యేసు 23వ వచనం నుండి 26వ వచనం వరకు ఆజ్ఞతో ముగించాడు. ఆజ్ఞ అనేది గ్రీకు పదం "ఎన్టోల్" (entole) నుండి అనువదింపబడింది. యోహాను సువార్తలోను మరియు అతని పత్రికలలోను ఇది బాగా వాడబడిన పదజాలం. ఇది నైతిక మరియు మతపరమైన ఆజ్ఞలలో వాడబడింది. మత్తయి 5:19 దయచేసి చూడండి. ద్వేషించటానికి మనం ఇష్టపడే కోపాన్ని ఎలా భర్తీ చేయాలో అనే దానిపై తర్వాత పాఠాలలో ఈ లేఖన భాగం యొక్క అభ్యాసాన్ని చేర్చుదాం.

## చర్చకోసం ప్రశ్నలు

1. ఏ భావంలో కోపం అనేది ఒక ప్రాంతీయ వ్యవస్థయై వుంది?
2. కొంత మంది మానసిక వైద్యనిపుణుల ప్రకారం కోపోద్రేకాన్ని రేపుటకు కారణమయ్యే మూడు తత్వాలను పేర్కొనండి.
3. కోపం సోకేదిగా, అంటేదిగా ఎలా ఉందో వివరించండి?
4. ఒకని శరీరానికి కోపం విషపూరితమైనదిగా ఎలా ఉందో వివరించండి.
5. కొండ మీద ప్రసంగం కోసం రెండు చారిత్రాత్మక సందర్భాలను వ్రాయండి.
6. హత్య మరియు మోషే ధర్మశాస్త్రము విషయం పట్ల యేసు సామీప్యంలో వున్న వ్యత్యాసం ఏమిటి?
7. ఒక వ్యక్తి తన వ్యక్తిత్వంలో భాగంగా కోపోద్రేకాన్ని ఎలా సంపాదించుకుంటాడు?
8. ఏ భావంలో కోపం అనేది బలమైన గుణానికి హాని చేస్తుంది?
9. కోపోద్రేకము మరియు నీతి గల తీర్పు ఈ రెండూ కలిసి పనిచేయవు ఎందుకని?
10. ఈ పాఠం కొరకైన లేఖనంలో యేసు ''సహోదరుడు'' అనే పదాన్ని ఉపయోగించాడు? కోపమనే ఉద్రేకానికి సంబంధించిన మన అభ్యాసాన్ని ఏ సందర్భంలో ఇది భర్తీ చేస్తుంది?
11. కోపాన్ని గూర్చి యాకోబు నుండి మనం ఏం నేర్చుకున్నాం?
12. ఒక వ్యక్తిలో కోపం దాని పూర్తి స్వభావాన్ని తీసుకొనుచుండగా కోపం యొక్క వృద్ధి పొందే శక్తి గల త్రోవను తెలపండి?
13. మన శత్రువులుగా మారిన వారిపై పగ తీర్చుకోకూడదని క్రైస్తవులు ఎందుకు భావిస్తారు?

* ఎర్నెస్ట్ ఎమ్. లిగోన్ వ్రాసిన "క్రైస్తవ వ్యక్తిత్వం యొక్క మనస్తత్వం" (The Psychology of Christian Personality). అనే పుస్తకంలోను మరియు డా. ఎమ్. స్కాట్ పెక్ వ్రాసిన పుస్తకాలలోను కనిపించే మానసిక సంబంధమైన మూలాల నుండి మరియు ఇతర నిపుణత గల మూలాల నుండి సేకరించిన సమాచారం ఈ పాఠాలలో ఉపయోగించబడింది.